
# సత్తిరాజు శంకరనారాయణ

## – చెయ్ తిరిగిన రేఖా చిత్రకుడు –



కందమ్ముల, నందమ్ముల, చందమ్ముల సత్కృత స్నేహ స్పందమ్ములను తన రేఖా చిత్రముల ద్వారా ఎందరికో హృదయ స్పందనములు కల్గించిన చిత్రకారుడు సత్తి రాజు శంకరనారాయణ (శంకర్) సలక్షణ చిత్రలక్ష్యపు విధానాన్ని ఏమని వర్ణించగలను?

ఆమని కోకిల వంటి ఎన్నో స్వరాలను మద్రాసు ఆకాశవాణిలో వినిపింపచేసిన నిర్దేశికుడాయన. (AIR డైరెక్టరు). సత్తిరాజు వేణుగోపాలరావుగారి సుపుత్రుడు. సుప్రసిద్ధ చిత్రకారుడూ, సినిమాదర్శకుడైన 'బాపు' సోదరుడైన శంకరనారాయణ వంశం కళా సాంస్కృతీపరుల వంశం. తండ్రి వేణుగోపాలరావుగారు మద్రాసు హైకోర్టు న్యాయవాదిగా ఉన్నతమైన నియోగీ వంశఖ్యాతికి నిలువెత్తు మార్గదర్శనం చేసినవాడు. శంకర నారాయణను గూర్చి ఇంకా విశదీకరించాలంటే సుప్రసిద్ధ రచయిత చలనచిత్రనిర్మాతయైన ముళ్ళపూడి వెంటక రమణ వియ్యంకుడు.

శంకరనారాయణ రేఖా వైచిత్రి భారత ప్రధాని పి.వి. నరసింహారావు రేఖాచిత్రంతో ప్రారంభమైంది. చిత్రకారుని వైచిత్రి అతడు గీచిన రేఖాచిత్రాల ద్వారా విదితమవుతుందని శంకరనారాయణ పాలభాగం, నేత్రయుగళంబట్టి గ్రహించాను. ఆయన గీచిపంపిన నా రేఖాచిత్రం క్రింద SHANKAR యని సంతకం చేసారు. అది చూడగానే నా అంతర్నేత్రం మూడు దశాబ్దాల క్రితం 'శంకర్స్ వీక్లీ' చిత్రకారుడు శంకర్ని గుర్తుచేసింది. అయితే ఆ 'శంకర్'ది వ్యంగ్యధోరణి. ఆయన కార్టూనిస్టు– ఈయనది కేష్టనిష్టు శైలి. యధాతథంగా ఆయన గీచే చిత్రాల్లో 'ఆయా వ్యక్తుల ముఖభావాల్ని అచ్చుగుద్దినట్లు ప్రతిబింబచేస్తారు. ప్రతిస్పందింపచేస్తారు. ఒకసారి నేను న్యూయార్కు వరల్డు ట్రేడ్ సెంటర్లోని ఓ కంప్యూటర్ ఎదురుగా ఉండిన ఉత్తరక్షణంలోనే నా రేఖా చిత్రం వచ్చింది. అది యంత్రం పని, ఇది చిత్రకారుని కుంచె కూర్చిన పని రేఖా చిత్రకార విశిష్టత. ●

## 'రి'టైర్ కాలేదు; ఎనర్జీని రీఛార్జి చేసుకున్నాడు!



సత్తిరాజు శంకరనారాయణ. అలవోకగా అసాధారణ నైపుణ్యంతో పద్దెనిమిదేళ్ల వయస్సువానిగా చిత్రాలను గీస్తున్నాడు. శ్రీశంకర్ చేతిలోంచి సృష్టించబడిన సంగీత, నృత్య, నాటక, సాహిత్య, క్రీడా, రాజకీయ ప్రముఖుల చిత్రాల సంఖ్య 1800 దాటిపోయింది. ఈయన (www.sankarportraits.com) చిత్రకళ సామర్థ్యాన్ని 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డు' వారు 2011లో జాతీయ స్థాయి రికార్డు సాధకుడిగా సత్కరించింది. శాస్త్రీయ సంగీత కళాకారుల చిత్రాలను TAG కార్పొరేషన్వారు తమ పురావస్తు చిత్రాల భాండాగారాల్లోనూ, చెన్నై మ్యూజిక్ అకాడమీవారు వీరి నృత్యకళాకారుల చిత్రాలను తమ అకాడమీ పురాచిత్ర భాండాగారంలో భద్రపరచకున్నారు. 10 మంది కన్నడ సాహితీ ప్రముఖులు చిత్రాలలో ఏడుగురు 'జ్ఞానపీఠ్' గ్రహీతలు. ఆయన గీసిన చిత్రాలు 2007లో మైసూర్లో ఒక ప్రత్యేక ప్రదర్శనకు ఎంపికయ్యాయి. 40 మంది సినీహాస్యనటులు, 40 మంది ఇతర సినీ, సంగీత, దర్శక ప్రముఖుల చిత్రాల్తో శ్రీ శంకర్ రూపొందించిన పుస్తకం 'హాస రేఖలు' (2008లో) హైదరాబాద్లో హాసం ప్రచురణల ద్వారా ప్రచురింపబడి ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరింపబడింది.

108 మంది ప్రముఖుల చిత్రాలతో 'ధ్రువతారలు' శీర్షికన ముఖి మీడియా ప్రచురించి శ్రీ శంకర్ చిత్రాల పుస్తకం 2011 అక్టోబర్లో హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరింపబడి వరుసగా మూడురోజులు సందర్శకుల కోసం ప్రదర్శనం ఏర్పాటు చేసారు. కర్ణాటక చిత్రకళ పరిషత్వారు శ్రీ శంకర్కి 'మైసూర్ తలపాగా' చుట్టి ఘనంగా సత్కరించారు. అలాంటి ఆనందమే ప్రధాని మన్మోహన్ సింగ్, అమితాబ్బచ్చన్, అబ్దుల్కలామ్, రతన్టాటా, సచిన్ టెండూల్కర్, అక్కినేని, ఆశాభోంస్లే వంటివారు తమ చిత్రాలు చూచి యీ చిత్రాలపై సంతకం చేసినపుడు శంకర్ పొందిన ఆనందం, సత్కార ఆనందాన్ని మించిపోయింది. ఇండియన్ ఇంకుతోనో, చార్కోల్తోనో, వేస్తూ వచ్చినా పూర్తిగా మనసుపెట్టి పెన్సిల్ స్కెచ్లలో ప్రముఖుల బొమ్మలు గీయటాన్ని సాధనచేసింది 1995లో ఆకాశవాణి నుంచి రిటైరయ్యాకనే.

సత్తిరాజు వేణుగోపాలరావు – సూర్యకాంతమ్మల అయిదుగురు సంతానంలో ఒక ఆణిముత్యం శంకరనారాయణ. శంకరనారాయణ బాబాయి బుచ్చిబాబు ప్రముఖ రచయిత, కళాకారుడు. ఆ కుటుంబంలో ఇంతమంది ఇన్ని రకాలు బొమ్మలు గీస్తున్నా, పెన్సిల్ రేఖా చిత్రాలు గీచేది శంకరే! చిత్రాల్ని రంగుల్లో కూడా వేయగలరు. సమయం తీసుకుంటుంది. 2003లో భార్యావియోగం కొంత క్రుంగదీసినా కూతుళ్లు అరుణశ్రీ (హైదరాబాద్) అపర్ణ (చెన్నై) కొడుకు అనిల్కుమార్ (బెంగుళూర్)ల ప్రోత్సాహమే తనచేత పెన్సిల్ స్కెచ్లు వేయిస్తూందంటారు శ్రీ శంకర్. **(వచ్చే సంచికలో చూద్దాం!)**

# రాజ్‌కుమార్ పదవీ - రమణుడు!

## పెదవి విరిస్తే మధుహాసమే!

వద్దురా పోవద్దురా
రాజకీయాలు మనకొద్దురా!!
అందరికీ అందుబాటు సేవలందు
రాచబిడ్డలా బ్రతుకుమురా!
క్షీరపురివాడవు! క్షీరరామలింగే
శ్వరునివలె తెల్లగా ఉన్నావు!
రాజకీయాలకొచ్చి నల్లపడవద్దు!
రాజకీయమొక కాన్సర్!
నలిగి పోవద్దు! నల్లపడిపోవద్దది
'కాన్సర్' అని నా 'ఒన్సుమోర్' శుభాశీస్సందుకో!

పశ్చిమగోదావరి జిల్లా పాలకొలను అనబడు పాలకొల్లుకు కూతదూరంలో మేడపాడు గ్రామం ఉన్నది. అట్టి కులీనగ్రామంలో పుట్టినవాడీ పాలబుగ్గల రాజ్‌కుమార్. మా అన్నగారి ఏకైక కుమారుడు సత్యనారాయణకీ రాజ్ తల్లితండ్రులు సుపరిచితులు! అయితే నాకు **ఎస్ఢశథరామరెడ్డి** తలపెట్టిన లక్షరూప్యముల ప్రదానోత్సవంలో రాజ్‌కుమార్ అగ్రాసనాధిక్య పీఠమలంకరించడంతో పరిచయం తొలకరించింది. అప్పట్నుంచీ వరుస తప్పకుండా తెలుగు సమావేశాలకు రాజ్‌కుమార్ వస్తూండడం పలుకుల చిలకరింపుతో పరస్పరం ఆనంద కందితుల్ను చేయడం అనుపల్లవి, చరణములుగా కొనసాగుతూంది.

తమిళనాడు ప్రభుత్వంలో గల ఐ.ఏ.ఎస్. తెలుగు అధికారుల్లో రాజ్‌కుమార్ అనేక ప్రభుత్వశాఖల్లో కమీషనర్‌గా సెక్రటరీగా ముఖ్య పదవులను నిర్వహించారు.

నీలగిరి జిల్లా కలెక్టర్‌గా ఉన్నపుడు విధుల నిర్వహణలో అన్ని వర్గాలకూ అందు బాటులో ఉండి మన్ననలు పొందారు. ముఖ్యంగా పేదలకు పెన్నిధిగా మన్ననలు పొందారు.

రాజ్‌కుమార్ చెన్నయ్‌లోనే రాష్ట్ర ప్రభుత్వపు ప్రధాన శాఖలకు తలమానిక బాధ్యతలు వహించినా, తలబిరుసుతనాన్ని చూపలేదు. అందరితో కలిసిపోయే కలుపుగోరుతనం రాజ్‌కుమార్‌లో ఉన్నది. "ఏదేశమేగినా ఎందుకాలిడినా, పొగడరా, నీ తల్లి భారతిని' యని రాయప్రోలు వారి కీర్తనా పల్లవి 'ప్రోలు' దనం రాజ్‌కుమార్ రక్తంలోని అనువణువునా నిండి వున్నది. స్థానికంగా ఎక్కడే తెలుగు సమావేశం జరిగినా, రాజ్‌కుమార్ సామాన్య ప్రేక్షకునిగానే పాల్గొనడం ఆయన నిరాడంబర తనానికి నిండుతనం కూరుస్తూంటుంది.

తెలుగు సంఘాలు ఎన్నో, ఎన్నెన్నో ఆయన్ను బిరుదములతో, సత్కారములతో అభినందనములతో కృతజ్ఞతలు వెల్లడించాయ్.

అతడు 'రాజ్' కుమార్న్ కాదు. 'సేవారాజ్' ననిపించారు. మద్రాసు విశ్వవిద్యా లయంవారు 'కళాప్రపూర్ణుడు' (డాక్టరేట్) బిరుద ప్రదానముతో గౌరవించారు.

రిటైర్ అయినా 'టైర్డు'గాని టైగర్ రాజ్‌కుమార్! విశ్రాంతి అధికారియైనా అవిశ్రాంత పథికుడు రాజ్‌కుమార్! పదవిలో ఉన్నపుడూ, పదవీ విశ్రాంతకుడైనా 'సేవారాజ్' పదవిలో విశ్రమించడనే అస్మదీయుని విశ్వాసం!



ప్రభుత్వ అధికారిగా విశ్రాంతి పొందాను. కానీ... సేవచేసే వ్యక్తిగా ఇంకా విశ్రాంతి తీసుకోలేదు. నా సేవలు తప్పకుండా కొనసాగిస్తా, అందరికీ నావంతు సహకారం అందిస్తుంటా. - రాజ్‌కుమార్

ఎప్పుడూ, ఎల్లప్పుడూ రాజకుమార్, కుటుంబ సభ్యుల అభ్యున్నతిని గోరే 'ప్రముఖాంధ్ర' నిండు మనస్సుతో ఆయురారోగ్య సౌభాగ్యములతో వర్ధిల్లాలని ఏడుకొండల ఱేడును ప్రార్థిస్తూన్నది.

**పల్లె పల్లె పైడిపసిడి పచ్చని**
**మేడపాడు నందు పుట్టినవాడు**
**ఇతడేన! పెచ్చు చదువుల్చదివి**
**ఐఏఎస్ పదవుల ఎస్ఎస్సని**
**–లెస్సగ రాజకుమారుడనిపించుకున్నవాడు మా పాలకొల్లు రాజకుమారుడు!**

నీర రహిత క్షీరము త్రావిన వాడు పసిడి వన్నెపు వన్నెకాడు సూనృతవ్రత శూరుడు! అప్పటికి ఇప్పటికి వన్నె తరగనివాడు రాజకుమారుడయ్యె.

అసత్యం, అసుఖం, అశాన్తి ఉన్న యీ లోకం తెలియబడుచున్న విశ్వంబు దృష్టమవుతున్నపుడు– తెలివివై సర్వంబున మంచిని కాంచు ద్రష్ట మా రాజ్‌కుమార్ అను మాటలు ఎస్సెస్ దశరథరామిరెడ్డి నాకు తలపెట్టిన బంగారు పతక ప్రధాన సభకు రాజ్‌కుమార్ వచ్చినపుడే ప్రతిభ ప్రగతి రహస్యం గ్రహించాను. ●



తితిదే లడ్డు ప్రసాదం, గజమాలతో సత్కరిస్తున్న మీసాలరాజు కనుమూరి బాపిరాజు, ఆనందకుమార్ రెడ్డి ప్రభృతులు

*Compliments from*
**Sri Krishna Bhat**
When you come to
Holy Pilgrimage Centre Tirupati & Tirumala
**WOOD SIDE ANNEXE**
Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.
**WOODSIDE**
Ring Road, Tirumala. Ph : 517504
**HOTEL WOODSIDE**
E.Car Street, Tirupathi. Ph : 2284464

# బెజవాడ బందరు మధ్య స్టేషన్లు

**తెలుగు భాష, సంస్కృత భాష సౌందర్యాన్ని ఎంత చెప్పినా తక్కువే అనిపిస్తుంది. ప్యాసింజెరు రైలులో ఇద్దరు భాషాభిమానుల మధ్య నడిచిన రసవత్తర సంభాషణ.**

ఒకసారి దువ్వూరి వెంకటరమణశాస్త్రిగారు బెజవాడ నుంచి బందరుకి రైల్లో వెడుతూ ఉండగా రెండు మూడు స్టేషన్లు దాటిన తర్వాత పక్కనున్నాయనని 'తరువాత వచ్చే స్టేషన్ ఏమిటండి? అని అడిగారట. ఆయన 'తరిగొప్పుల' అని చెప్పాడు. కొంచెం సేపయిన తర్వాత మళ్లీ "వచ్చే స్టేషన్ పేరు?" అని అడిగితే పక్కనున్నాయన సమాధానం "ఇందుపల్లి" అని. కాస్సేపయిన తరువాత మళ్లీ ఇప్పుడు వచ్చే స్టేషనేమిటి" అని అడగ్గానే పక్కాయనకి విసుగుపుట్టి, "ఏవండీ మీకు సంస్కృతం వచ్చునా?" అని అడిగారట. దువ్వూరివారు మహాపండితులు. అయినా "ఏదో కొద్దిగా వచ్చులెండి" అని అన్నారు. అప్పుడు ఆ పక్కనున్నాయని "అయితే ఈ శ్లోకం రాసుకోండి – స్టేషన్ల పేర్లన్నీ గుర్తుంటాయి" అని ఇలా చెప్పాడట–



"బెరాని ఉత దోగు నూక
వపెచిమాః క్రమాత్
స్టేషన్సు బెబం శాఖాయాం
నూక్రాస్యాదితి నిర్ణయః"

అప్పుడు శాస్త్రిగారు రాసుకుని చదువుకున్నారు.

బె = బెజవాడ
రా = రామవరప్పాడు
ని = నిడమానూరు
ఉ = ఉప్పులూరు
త = తరిగొప్పుల
ఇం = ఇందుపల్లి
దో = దోసపాడు
గు = గుడ్లవల్లేరు
నూ = నూజెళ్ళ
క = కవుతరం
వ = వడ్లమన్నాడు
పె = పెడన
చి = చిలకలపూడి
మ = మచిలీపట్నం
బెబం = బెజవాడ బందరు మధ్య స్టేషన్లు.

కానీ "న్యూక్రాస్యాత్' అనే పదం అర్థం కాక ఏమిటి అని ఆ పక్కాయన్ని కదిపితే వెంటనే ఆయన "నూజెళ్ళలో క్రాసింగ్ అవుతుంది" అని చెప్పి దిగిపోయాట్ట. ఇంతకీ ఈ శ్లోకం చెప్పిన మహానుభావుడి నామధేయం మాత్రం తెలీదు.

(maganti.org నుండి సేకరణ)

**కొసమెరుపు :** గుడివాడ స్టేషన్ గురించి ఆ అజ్ఞాత కవి ఎందుకు చెప్పలేదో నాకు తెలియదు. ●


*Lovely Stay at Holy Tirupathi* *The Gateway of Lord Balaji*

**HOTEL MAYURA**

**204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)**
**(Opposite Bus Station)**
**Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911**
**e-mail : mayurahotels.yahoo.co.in, Grams : "MAYURA"**


# తెలుగు తెలుగు అంటాం తెలుగులోని విజ్ఞాన వెలుగుల నెరుగుదుమా?

తెలుగు సారస్వతంలోని ఆణిముత్యాలను వెదికి అందించిన సత్యసాయి వివరించిన అపూర్వ జ్ఞాన సౌధపద్యాలనొక్కసారైనా చదవండి!

**విద్యయొసగును వినయంబు వినయమునను**
**బడయు పాత్రతః పాత్రత వలన ధనము:**
**ధనము వలన ధర్మంబు : అద్దాని వలన**
**ఐహికాముష్మిక సుఖంబు లందు నరుడు** –**భారతము**

**విద్య నిగూఢగుప్తమగు విత్తము రూపము మానవాళికిన్**
**విద్య యశస్సు భోగకరి విద్యగురుండు విదేశబంధువున్**
**విద్య విశిష్ట దైవతము విద్యకు సాటి ధనంబులేదిలన్**
**విద్య నృపాల పూజితము విద్యనెఱుంగని వాడు మర్త్యుడే** –**భర్తృహరి**

**"అన్నదానము దానమన వచ్చునే కాని**
**అన్నంబు జాములో నరగిపోవు!**
**వస్త్రదానము గూడా భవ్య దానమె కాని**
**వ్రస్త్రమేడాదిలో పాతదగును!**
**గృహదానమొకటి యుత్కృష్ట దానమె కాని**
**కొంప కొన్నేండ్లలో కూలిపోవు!**
**భూమిదానము మహా పుణ్యదానమెగాని**
**భూమి అన్యుల జేరిపోవచ్చు!**
**అఱిగిపోక యుంచుకయేని చిఱిగిపోక**
**కూలిపోకయు నన్యుల పాలుగాక**
**నిత్యమై నిర్మలంబయి నిశ్చలమయి**
**ఒప్పుచుండ విద్యాదానమొకటి జగతి"** – అన్నది వాస్తవమే.

**కం:** **చదువని వాడజ్ఞుండగు**
**చదివిన సదసద్వివేకచతురత కలుగున్**
**చదువగ వలయును జనులకు**
**చదివిన శీలంబు మిగులచక్కగా అబ్బున్** – **భారతము**

**జ్ఞానముయొక్క గమ్యము ప్రేమయే**
**సంస్కృతి యొక్క గమ్యము పరిపూర్ణతయే**
**ప్రజ్ఞయొక్క గమ్యము స్వేచ్ఛయే**
**విద్యయొక్క గమ్యము శీలమే** – **'బాబా'**

# దేశాన్ని ప్రేమించే యువశక్తి కావాలి! ధీశక్తి జనించాలి! భీరత్వ మేకార్యాన్నీ సాధించలేదు!



నేతాజీ సుభాసు కార్యోన్ముఖుడై ధీరత్వం చూపాడు!!

–స్వామి వివేకానందుడు, కర్తవ్య నిర్వహణను పురిగొల్పాడు!!

**జన్మకర్మచమేదివ్యమ్! ఏవం యోవేత్తి తత్వతః!**

**త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతిసోఽర్జున!**

–భగవద్గీతను ఎందరో చదువుతారు! అర్జునా నా జన్మకర్మలు దివ్యములు నిర్మలములు (అకళంకములు) అలౌకికములు. ఈ తత్వరహస్యమెరిగి, కర్తవ్య నిర్వహణా ధర్మయుతుడైనవాడు. తనువును చాలించి, మరల జన్మింపడు! నాలోనే అంతర్లీనమవుతాడు అన్నాడు భగవానుడు.

– నాదృష్టిలో నా అంతరార్థం మరో కోణార్థమును నిర్వచించింది. కనుకనే వారికి సములగువారు లేరని నా భావం. ఇలా నా నమస్కారములు నేతాజీ, వివేకానందులకేయని తెలియజేస్తున్నాను. వీరి తరువాత వల్లభాయ్‌పటేల్కు నమస్కరిస్తాను. వీరి ముగ్గురికీ సరితూగేవాళ్ళు భారతావనిని పుట్టలేదు. వీరి (ర)పథంలో కర్తవ్య గరిమను చూపిన వారులేరు. వీరు పునర్జన్మ మెత్తినచో ప్రపంచ దేశాలందు భారతీయధర్మం గురుత్వస్థానంలో ఉండేది.

ఏ కోశాన్నో వీరి పాదముద్రలు చెరగకుండా ఉన్నందుననే దేశంలోని ప్రాంతాలు సస్యశ్యామల కోమలత్వం కలిగి ఉన్నవి– ఎవరో ఎవర్నో జాతి నుద్ధరించారను కోవడం పొరబాటు.

గీతాచార్యులు విశ్లేషణ అపూర్వం. మంచి పనిచేయడమే కర్మ! ప్రతీ ఒకరూ కర్మను ఆచరించాలి! కర్మను ఆచరించక పోవడం ప్రమాదకరం!! అన్నారు.

**కర్మణ్యే వ్యాధికరస్తే మాఫలేషు కథాచన**

**మా కర్మఫల హేతుర్భూ! మాతే సంగోఽస్త్వ కర్మణీ!**

కర్తవ్యమును (మంచియని భావించాలి) ఆచరించుటయందే నీకు అధికారం ఉన్నది. లాభం ఆశించి ఏ పని చేయకు. చెట్టు ఏమైనా ఫలాన్ని ఆశించి ఫలాన్ని యిస్తున్నదా? మొక్క ఏమైనా ఆశించి పుష్పాన్నిస్తున్నదా? మేఘమేమైనా ఆశించి వర్షాన్ని కురిపిస్తున్నదా? నది ఏమైనా ఆశించి నీరు యిస్తున్నదా? చెట్టు కొమ్మలను నీవు నరికినా, తిరిగి చిగురు కాయలు, ఫలాలు యిస్తున్నది. నదులను కాలుష్య కోరలందు బంధిస్తున్ననూ, వాటంతటవే ప్రక్షాళన చేసుకుంటున్నవి. మరీ దారుణంగా రసాయన పదార్థాలను చెత్తాచెదారములను విడుస్తూ తీరములను మలకలుషితం చేసినపుడు మనం దుష్ఫలితములను అనుభవించే దుర్గతి కలుగుతుంది గానీ, నదికే నష్టమూ లేదు. కావలసినంత జలమును నది యిస్తున్నది. మనమే సాగరం పాలు చేస్తున్నాం. కర్మఫలాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నాం. అందుకే–

సమత్వబుద్ధి యోగము కంటె సకామకర్మను చేయమన్నాడు భగవానుడు.

మనమే రెండు చేతులూ మోడ్చి ఒక నమస్కారం చేస్తాం. నీవు తప్ప ఇతః పరం బెరుగమని అంకితభావం ప్రకటించం! ముడుపులు కడతాం! ముల్లోకాధిపత్యం కోరతాం! కానీ ఫలం యిచ్చేది భగవంతుడనీ సమర్పణ భావం చేయం.

అర్థంపర్థంలేని వారల పాదాలకు మ్రొక్కుతాం. ప్రత్యక్ష గురువులుగా, ప్రేమ స్వరూపులైన తల్లిదండ్రులకు మ్రొక్కం. బయట గురువులను అన్వేషిస్తాం. అర్ఘ్య పాద్యాదులు సమర్పిస్తాం. కానీ భగవంతుడనేది యెక్కడో ఉన్నాడని అన్వేషణెందుకు– "నీలోనే ఉన్నాను. నీ అంతరాత్మలో ఉన్నాను. నీ కర్మను విడువకు. నీవు నీ కర్తవ్యాన్ని నిర్వహించు. సర్వేశానుగ్రహం లభిస్తుంది. ఆ సర్వేశ్వరుడను నేనే" అంటాడు పార్థునికి విశ్వరూప దర్శనమిచ్చి – భగవానుడు నాలో నీవున్నావు. నీవే నేనన్నాడు. నేనుగాక ఏదీలేదన్నాడు. భీరత్వం వీడమన్నాడు. ●

# చెప్పకు చెప్పకు సిరిపాపా!



పె.పే

తాత ఏంటి 'పె.పే' లయ్యాయా అని అంటాడేంవిటే బామ్మా!

చెబుతానుగానీ, ఎవరికీ చెప్పకు!

అలాగే–

'పె' – అంటే పెళ్ళి!

'పే' – అంటే పేచీ!

– పెళ్ళిలో పేచీలయ్యాయా– అని అడుగుతారు!

ఎందుకు పేచీలూ?

ఉబుసుపోక!

–అంటే ఏంవీ లేదు పాపా! అబ్బాయి తండ్రిగారు కోపపడ్డానికి కారణం దొరకలేదు. అమ్మాయి తరపువారు అమ్మాయిని (పెళ్ళి కూతుర్ని) బుట్టలో పెట్టి తీసుకుని వస్తున్నారు. పెళ్ళికొడుకు తండ్రి మొఖం కందిపోయి– 'మీ అమ్మాయిని బుట్టలో పెట్టి తీసుకుని వస్తున్నారు. మా అబ్బాయి మాత్రం నడిచి రావాలా? ఇదేంవిసొంపండీ! విసుగ్గా అన్నాడు. నవ్వాలో ఏడవాలో తెలియక అక్కడున్న వారందరూ ఫక్కున నవ్వారే మనవరాలా! మీతాత చోద్యంగా 'పె.పే' అంటారదే! అంటే పెళ్ళిలో పేచీ – అని అర్థం.

**'రె.మూ'** అంటే ఏంవిటే బామ్మా?

రెండు కోట్లూ మూడు లక్షలూ.

మన నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ముఖ్య మంత్రిత్వానానికి పదేళ్ళు దూరంగా ఉన్నారు! రాష్ట్రపతి భవనప్రాంగణంలో మూడువేల మంది పెద్దలూ– సార్కుదేశాల అధినేతలు రావడం చూసారు–

నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రి పదవీస్వీకారాన్ని రెండుకోట్ల రూపాయల వ్యయంతో, మూడులక్షల మంది పెద్దలూ, రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో చేసుకోవాలనుకున్నారు. నక్షత్రాల్లా ఎలెక్ట్రిక్ దీపాలూ, సభ దగ్గరే ఎలికాప్టర్లు ఆగడానికి ఎలిపాడ్లు! ప్రత్యేక విమానాల్లో వచ్చిన అతిథులూ, ప్రత్యేక రైళ్ళు, బస్సుల్లో, కారుల్లో వచ్చిన అభిమానులూ– మూడు లక్షల మందికి పైగా వచ్చారులే! నువ్వు నేను చూడలేక పోయాముగానీ– ఆరవ జార్జి, ఎలిజబెత్ రాణుల పట్టాభిషేకం కూడా యిలా జరగలేదంటే నమ్ము – 'చంద్ర – బాబు' కదా! అదే రె.మూ.

## చెప్పకు చెప్పకు సిరిపాపా చెబితే నీ కళ్ళుపోతాయి!



**పా.న.వ** అంటే ఏంవిటి తాతా!

పాండురోగంలా వదలని జబ్బమ్మా. **'పా'** అంటే పాదాలకు, **'న'** అంటే నమస్కారం **'వ'** అంటే వద్దని – పది సంవత్సరాలుగా దొరలూ, దొరసానులకు నమస్కారములు పెట్టే పాడు అలవాటేమో– నరేంద్ర మోడీగారికీ పాదనమస్కారం పెట్టడం ప్రారంభించారు. ఆ పాద నమస్కారం పెట్టించుకోవడం ఆయనకు యిష్టం లేదు. అభ్యంతరం పెట్టారు. పాదనమస్కారములు వొద్దు పనిచేయండదే 'ముద్దు' అని తిరస్కరించారు.

**'పా న వ'** అంటే పాద నమస్కారం వ అంటే వద్దని అర్థమమ్మా!

'తాతా నీది పెద్ద బుర్ర' అంది మనమరాలు.

ఈ పెద్దబుర్ర లెవరికీ అవసరం లేదే చిట్టితల్లీ! ●

# హాస్యనటులకు రాచబాట వేసిన కస్తూరి శివరావు

## తన బాటను తానే పోగొట్టుకున్నాడు!!



శివరావు ఎన్నిసినిమాల్లో నటించినా 'బాలరాజు' చిత్రానికి వచ్చినంత పేరు మరే చిత్రానికీ రాలేదన్నది వాస్తవం.

"అరె ఇటు చూడండ్రా! శివరావు వచ్చాడు. శివరావు వచ్చాడు..."

–అంతే, ఆ రైలు ఫ్లాట్‌ఫారమ్ మీదున్న సినీ అభిమానులంతా అక్కినేనిని వదిలేసి కస్తూరి శివరావుకేసి పరుగులు తీశారు.

ప్రతిభావారి 'బాలరాజు' (1948) జానపద సినిమాల్లో పెద్దహిట్టు. శతదినోత్సవాలు, రజతోత్సవాలు జరుపుకుంది. కొన్ని వూళ్లలో 365 రోజులూ నడిచింది. అందులో హీరో అక్కినేని నాగేశ్వరరావు. అప్సరస అంజలీదేవి, నాయకి ఎ.స్వరలక్ష్మి, ముఖ్య హాస్య పాత్రధారి కస్తూరి శివరావు. 'బాలరాజు' బృందం శతదినోత్సవాలకి చాలా పట్టణాలు తిరిగింది. రైలు బండి నుండి అక్కినేని దిగగానే, వేచివున్న అశేష ప్రజానీకం ఆయన్ని చుట్టు ముట్టేవారు. శివరావు కనిపించగానే, ఈ అభిమానులంతా, హీరోని వదిలేసి, శివరావు వైపు పరుగెత్తేవారు. అంతకుముందే శివరావు హాస్యనటుడిగా ప్రసిద్ధికెక్కినా, 'బాలరాజు'తో ఆ ప్రసిద్ద జెండా ఇంకా పైపైకి వెళ్లి ఎగిరింది. ఆ తర్వాత చాలా చిత్రాల్లో నటించాడు. 'సూపర్ కమెడియన్' అనిపించుకున్నాడు. అతని కాల్ షీట్లు దొరికేవి కావు. ఇచ్చిన కాల్‌షీట్సుకు కూడా సరిగా వెళ్లేవాడు కాదు. ఐనా, ప్రజలకి శివరావు కావాలి కాబట్టి, నిర్మాతలకీ కావాలి. 'గుణసుందరి కథ' (1949) మరింత విజయం సాధించింది. అందులో అతడే హీరో. కె.విరెడ్డి దర్శకుడు. వాహినీ సంస్థ నిర్మాతలు. ఆ ఒక్క సంవత్సరంలోనే లైలామజ్ను, రక్షరేఖ, స్వప్నసుందరి, శ్రీలక్ష్మమ్మకథ వంటి చిత్రాలు శివరావుకు మంచి పేరు తెచ్చాయి.

1950లో శివరావు తానే దర్శకుడు, నిర్మాతగా 'పరమానందయ్య శిష్యుల కథ' తీశాడు. అక్కినేని, సీయస్సార్, లక్ష్మీరాజ్యం వంటి హేమాహేమీలు నటించారు. ఇది అంత గొప్పగా విజయవంతం కాకపోయినా, పెద్ద నష్టమేమీ కలుగలేదు.

మరో సినిమా తీయడానికి ఉపక్రమించడంతో ఆయన పతనం ప్రారంభమైంది. ఆత్మాభి మానం గర్వం పెరిగింది. 'ఇంత గొప్ప బతుకు బతికిన వాడిని, ఒకరి దగ్గరకు వెళ్ళి వేషాల కోసం చేతులు చాచను' అని మొండికెత్తాడు. అప్పటికీ 'అప్పు చేసి పప్పు కూడు', 'పాండురంగ మహత్యం' చిత్రాల్లో మంచి పాత్రలే ధరించారు. ఐతే, అంతక ముందు శివరావుకి వున్న పేరును నాటక రంగం ఉపయోగించుకుంది. నాటకాల్లో వేషాలు వేస్తూ ఊరూరా నాటకాలు వేసారు.

హాస్య 'సూపర్‌స్టార్'గా వెలిగినప్పుడే అతని దగ్గర 'బ్యూక్' అప్పట్లో ఖరీదైన కారుండేది. ఆ కార్లో అతను మద్రాసులో వెళుతూ వుంటే అభిమానులు కారు వెంట పరుగెత్తేవారు. మొదటి రోజుల్లో వేషాల కోసం సైకిలుమీద తిరిగిన శివరావు అదే రోడ్ల మీద కారులో తిరిగి, తిరిగి చివరికి డొక్కు సైకిల్ మీద తిరిగాడు! సంపాదించుకున్న లక్షలు ఎలా హరించుకుపోయాయో ఎవరి ఊహకీ అందలేదు. పెద్ద ఇల్లు మాత్రం చివరి వరకూ వుంది. గ్లామర్ తగ్గిపోయిన శివరావుని ఎవరూ పలుకరించినవారు లేరు. ఆంధ్రాక్లబ్‌లో కాలక్షేపం చేసేవాడు. అంతకముందు అతని ఇంటి చుట్టూ తిరిగిన నిర్మాతలు అలాగే వదిలేశారు.

ఇంత పెద్ద హాస్యనటుడు చివరికి దయనీయమైన మరణం పొందాడు.

ఇది స్వయంకృతాపరాధం, విధి! ●

## 'గిడి గిడి' శివరావు

సినిమాకు నాయికా నాయకులు ఎంత అవసరమో హాస్యనటులూ అంతే అవసరం. సినిమా మొత్తం సీరియస్‌గా ఉంటే ఎవరూ చూడరు. కథకు అవసరం ఉన్నా లేకపోయినా హాస్యాన్ని కలపాలి. తెలుగు సినిమాలో హాస్యం కస్తూరి శివరావు, లంక సత్యం, ఎల్వీ ప్రసాద్‌లతో ప్రారంభమయింది. శివరావు మొదట మూకీలకు వ్యాఖ్యాతగా, ప్రొజెక్టర్ ఆపరేటర్‌గా పనిచేశారు. నాటకాలు వేశారు వాటిలో పద్యాలు పాడారు. 'వరవిక్రయం' సినిమాలో ఓ చిన్న వేషంతో ఆయన తెరజీవితం ప్రారంభమైంది. 'చూడామణి'లో వేసిన పాత్రతో గుర్తింపు తెచ్చుకున్నారు. మొదటినుంచీ కమేడియన్‌గా నటించినా, బాగా పేరుతెచ్చిన చిత్రం 'బాలరాజు' అనే చెప్పాలి. శివరావు రూపమే నవ్వు పుట్టిస్తుంది. సన్నగా, అర్భకంగా ఉండే శివరావు తెరపై కనబడగానే ప్రేక్షకులు నవ్వుకునే వారు. తాను స్వయంగా పాడేవారు. 'బాలరాజు' సినిమాలో శివరావు పాడిన 'దేవుడయ్యా దేవుడు మాయదారి దేవుడు' పాట అప్పట్లో అందరినోటా వినిపించేది. ఆ సినిమా శివరావుకు స్టార్ ఇమేజ్ తెచ్చి పెట్టింది. ఆ సమయంలోనే అతనికి 'గుణసుందరి కథ'లో అవలక్షణాలు ఉన్న నాయక పాత్రను శివరావు ధరించారు. ఆ సినిమాలో బాగా నటించి శభాష్ అనిపించుకున్నారు. అందులో 'గిడిగిడి' అనే ఊతపదం బాగా పాపులర్ అయింది. ●


భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది


అంబికా దర్బార్‌బత్తి

We Provide your comfortable Stay and Tasty Food Hospitality

Bhimas Deluxe Hotel

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

# డా॥ ఎస్. శేషగిరిరావు విద్యా, వైద్య శ్రేయః కాముడు!
## -దేహం విడిచి 18 సంవత్సరములయింది!!-



డా॥ శేషగిరి రావు అందరూ మహానుభావులూ పుట్టిన అక్టోబర్ నెలలో 1907 సంవత్సరం 5వ తేదీన జన్మించారు. 89 సం॥ములు జీవించారు.

ఒక్కొక్కరి జీవితం ఒక్కొక్క చరిత్ర! దేహాభిమానం కన్నా దేశాభిమానం కల తెలుగు పెద్దలు వారెందరో వెళ్ళిపోయారు. అట్టి నిరాడంబరుడూ, నిబిడీకృతమైన ప్రేమకు నిదర్శనం డా॥ ఎస్. శేషగిరి రావు ఎందరికో తెలియకపోవచ్చు! కానీ తెలిసినవారి హృదయంలో గూడుకట్టుకునే ఉంటారు. గృహిణీ, సౌభాగ్యౌషధం, లోధ్ర అనగానే జ్ఞాపకం వచ్చేది కేసరీకుటీరం.

ఆయుర్వృద్ధి పూర్వకపు ఆయుర్వేదమందుల నిలయం! కేసరీకుటీరం. స్త్రీ రచయితల పాలిట గౌరవ ప్రదానం 'గృహలక్ష్మీ' కంకణం. గృహలక్ష్మిల హృదయనేత్రి, 'గృహలక్ష్మీ' పత్రిక. కేసరీ ముద్రణా సంస్థ. వెరశి వీటన్నిటినికీ మించి తెలుగు తమిళుల విద్యా ప్రదాయినీ, సాంప్రదాయ విద్యా సంస్థల సంజీవని. వీటన్నిటినీ దేశప్రజలకు అందచేసి, తాను తానుగా దేహం చాలించిన కె.యన్. కేసరి సోదరుడు డా॥ ఎస్. శేషగిరిరావును గూర్చి వ్రాయాలంటే నా కలం అదురుతున్నది; అంతరంగం వ్రాయాలంటున్నది.

డా॥ ఎస్. శేషగిరిరావుతో నాకు రెండు దశాబ్దముల అనుబంధం ఉన్నది. శేషగిరిరావు మోములో చెరగని చిరునగవు చిందులాడుతూ ఉండేది.

నవ్వుతూ మాట్లాడం ఆయన లక్షణం. కేసరిగారి తరువాత కేసరీ సంస్థల నిర్వహణపాలు ఉన్నప్పటికినీ- రాయపేట హైరోడ్‌లోని రాయపేట ఆసుపత్రికి అభిముఖంగా ఉన్న కేసరి కుటీరంలోకి నా అడుగు ఆయన కార్యాలయగదిలో అడుగిడిన తరువాత ఆయన మోము చిరునవ్వుతోనే పలుకరించేది. అన్ని విద్యా, వైద్య సంస్థల నిర్దేశికుని (డైరెక్టర్)గా ఉన్నప్పటికినీ సూటూబూటుల టిప్‌టాప్‌లుం దేవి కాదు. మద్రాసు పంచెకట్టూ, పైన ఓ తెల్ల చొక్కా ధరించిన సులోచనలములపైన మేమూ తెలుపేసుమా అనే క్రాపుకందని కేశాలూ- వెరశి అంతా తెల్లదనమే!

కేసరిగారి ఆశా, ఆశయాలకు భిన్నం కాకుండా- ఆ సంస్థల నిర్వహణలో పాలుపంచుకున్నా శేషగిరిరావు సంపద ప్రశాంతత.

డా॥ కేసిరగారి అర్ధాంగి మలయాళవంశజ, కేసరిగారి మరణానన్తరం ఆ కుటుంబమును కంటికి రెప్పలా కాపాడినవాడు కూడా శేషగిరి రావే. వాళ్ళు పెద్దలై వ్యాపారజ్ఞులై వర్ధిల్లడానికి శేషగిరిరావు అహరహమూ కృషి చేసారు. రాధా కృష్ణకు బాధ్యతలు అప్పచెప్పడంతో డా॥ శేషగిరి రావు బాధ్యతాయుతంగా బాధ్యతల్ని నిర్వహించారు. డా॥ కె.యన్. కేసరిగారి కెంతటి తెలుగు అభిమానం ఉన్నదో అంతటి అభిమానమూ డా॥ ఎస్. శేషగిరి రావులో ఉన్నది ఏ తెలుగు పత్రిక వారు వెళ్ళినప్పటికినీ 'కాదు, లేదు' అనకుండా 'లోధ్ర' ప్రకటనలిచ్చి ప్రోత్సహించేవారు. తనువలో ఉన్న 'తెలుగు' అభిమానాన్ని తనువున్నంతవరకూ తనలో నిక్షిప్తపరచుకున్నారు.

జులై 29వ తేదీ వచ్చినదంటే ఆ మహామహుని 1996 సం॥ జులై 29 తేదీ స్ఫురణకు వస్తున్నది. పద్దెనిమిది సంవత్సరాల క్రితం దేహం విడిచిన శేషగిరిరావుకు నివాళులర్పిస్తున్నాను.

ఇక్కడ శేషగిరిరావు సహధర్మచారిణి వరలక్ష్మమ్మను కూడా ఉదహరించవలసిన అవసరం ఉన్నది.

### ఎస్. వరలక్ష్మమ్మ

డా॥ ఎస్. శేషగిరిరావుకు తగిన గృహిణి. శేషగిరిరావు మరణానన్తరమ్ వారి గృహానికి రెండు పర్యాయములు వెళ్ళాను. దాస ప్రకాష హోటల్ నానుకుని ఆ గృహం పాత స్మృతులను కలిగిస్తూంటుంది. శేషగిరిరావు ఆశయాలను కొన సాగిస్తూ, కొన్ని విద్యా సంస్థలకు గుప్త దానప్రదాతగా ప్రోత్సాహమిస్తున్న కులీన సాంప్రదాయ కుటుంబిణి వరలక్ష్మమ్మ కూడా నిరాడంబే! శేషగిరిరావులా క్లుప్త సంభాషిణే! వరలక్ష్మమ్మను కూడా చూచి కూడా చాల రోజులైంది. సంవత్సరాలని కూడా చెప్పవచ్చు ●

---

# మనిషీ! 'మహి'కన్నా గొప్పవాడవురా!
## -మంచిని కోల్పోతే నీ కన్నా అధముడుండడు రా!-

తొలిపొద్దు నీ కృతి భానునిది సాయంత్రపు సంజెల పసిడి ఛాయల పసుపు వర్ణమే!

ఉదయా అంతర్ధానముల మధ్య ఆయన ఎర్రబడి కళ్ళెర్రజేసి ఉగ్రుడైనా, సాయం సమయానికి చల్లబడి అంతర్హితుడవుతాడు, తొలి మబ్బుల కిరణాల సన్నని వెలుగులో రెక్కల విప్పార్చి ఆకసమున ఎగిరెగిన పట్టి ఇసుకతిన్నెల్లో చతికలపడి అలసట మరిచి, ఆనందాబ్ధిలో ఉబ్బి తబ్బిబ్బవుతుంది. పచ్చదనాన్ని పూసుకున్న వనలక్ష్మికి పిండారబోసినట్లు నింగి వెలుగులు చిందె శరత్కాల రాత్రి కులుకులొలికిస్తున్ననూ మసిమారిన చీకట్లు చతికిలబడుతుంది. చిరుగాలి వీచుడికి రాయంస అనుభూతిని పొందుతుంది. కానీ, మనిషి అలాకాదు, అలాకానేరదు. దైవమును ప్రార్థిస్తాడు కానీ దైవశక్తిని విశ్వసించడు.

**ఇది అది అనుచు కోరతాడు**
**సర్వస్య శరణాగతి ననడు**
**అర్థములేని జీవితంలో-**
**అర్థం కోసమే పరితపిస్తాడు!**
**నిశ్చలత నిర్మలత ఉండదు**
**ఆకాశహర్మ్యాల నందుకోవాలనెడి**
**ఆశాపాశం ఉంటుంది!**
**నింగినున్న చందమామ నందుకోవాలని ఉంటుంది.**
**అనాథనాథ శ్రీనాథ లోకనాథుణ్ణి అందుకోవడం సాధ్యమా?**

ఇలాటి మనుష్యుల మధ్య ఎట్లు పోగలమను ప్రశ్న ఉదయిస్తుంది.
అందుకే-

**అవగాహనా శక్తి లోపం - ఆంతరిక వ్యక్తిత్వదోషం**
**సూర్యోదయము నుంచీ సూర్యాస్తమయం వరకూ-!**
**బోసి నవ్వుల పాపనుంచీ, బోసినోటి తాతవరకూ- ఒరులను నిందించడమే ఘనత అనుకుంటున్నారు -జన(యువ)త!**

**ఇది అది అనుచు ఏవేవో కోరికలు!**
**ప్రక్కవాడు పైకి వస్తున్నాడనే గుబులు!**

అర్థం లేకుండా, అర్థం కోసం వ్యర్థ లోచనం నిశ్చలత నిర్మలతను పోగొట్టుకుంటున్నాడు!

అ-గుణంబు అవక్రమును పెంచుకుంటూ అరాచక గోతులు తీసే వాడెవడు? అవిద్యాపరుడా?- కానేకాదు సుమీ! గుణత- సత్యగణిత లోపించిన బధిరుడు!

**కోటివిద్యలు నేర్చి గుణములేకున్నచో**
**విద్యల ఫలలేమి గల వింత శి(ప)శువు!**
**దేవుడి గుడులకు వెడతాడు; హుండి దండిగ నింపుతాడు-**
**నింపినదానికి నూరురెట్లు దోయాలనుకుంటాడు**
**ఏ హృదయం ప్రేమగలదో**
**ఏ హృదయం ద్వేషమెరుగదో-**
**ఏ హృదయం పరుల భాధలకు స్పందిస్తుందో**
**ఆ హృదయం అమృతహృదయం!**

-అలాటి 'అమ్మ'తనపు మెండు హృదయాలు రెండు మన ఆంధ్ర దేశంలోనే ఉండెనుకదాయని నా గుండె ఆనందంతో నిండిపోయింది. ఒకరు జిల్లెలమూడి అమ్మ! ఒకరు పుట్టపర్తి సత్యసాయిబాబా!-దైవం మానుషరూపేణా అవతరిస్తారని అనడానికి వీరిరువురినే ప్రామాణికంగా చెప్పుకోవాలి. అవధుల్లేని వారివారి అవ్యాజ, అమృత, అమేయ వాత్సల్యాలను ప్రాతః సంజెవేళల్లో స్మరించుకోవాలి; హృదయ సమర్పితులం కావాలి. ప్రతి కదలిక, ప్రతీమాట, ప్రతీ చర్యలోనూ వారి దయాగుణాలను అలవరచుకోవాలి! ●

# వీచెను కాలపు సుడిగాలి - విధికి లేదులే సుడిగాలి! "అని - పిని - శెట్టి"లను ఏ 'జాలి' లేని పెనుధూళి కమ్మింది!

అనేకానేక మంది జంటకవుల పుట్టిల్లు తెలుగుటిల్లు! కవులే గాకుండా, రచయితల్లో కూడా. 'సుంకర – వాసిరెడ్డి'; అనిసెట్టి – పినిశెట్టిలు చలనచిత్ర రచనా రంగంలోకి చొరబడి చందురుని మించు రచనా చంద్రికలను వెలయించారు.

అలాంటివారిలో అనిసెట్టి సుబ్బారావు– పినిశెట్టి శ్రీ రామమూర్తి లిరువురూ జంట రచయితలు!

**'అనిసెట్టి సుబ్బారావు – పినిశెట్టి శ్రీరామమూర్తి'**లనలేని– నా అర్భక శరీరపు 'టాక్కు' అదే వాక్కులెండి– **అని పినిశెట్టి**యని అభివ్యక్తీకరించింది. నా గళమూ – నా కలమూ సమ్మతము తెలిపిన ఏకపద – ఏకైక నాదం! 'అని-పినిశెట్టి'ల సాహితీ సంసారానికో ఆణిముత్యమైన 'సంతానం' చిత్రంలోని పాట–

**నిదురపో... నిదురపో.. నిదురపో**
**నిదురపోరా తమ్ముడా**
**నిదురలోనీ గతమునంతా**
**నిముసమైనా మరచిపోరా!**
**చందురుని మించు అందమొలకించు–**
**ముద్దు పాపాయివే!**
**చిగురాకుల ఊయలలో – ఇలమరిచిన ఓ చిలుకా–**
**మధురాశలు పలికేనో**
**నా మనసును చిలికేనో–**



మా పాలకొల్లువాడు
పినిశెట్టి శ్రీరామమూర్తి

–'అని – పిని' శెట్టిలిరువురూ పనిగట్టుకుని సినిమా సరళి గీతాల్లో సాహిత్య సరళీకృతిని సుతిమెత్తని అక్షరాల్లో చిందింపచేస్తే, సుసర్ల దక్షిణామూర్తి వర్యుడింకా సుతారమైన సుమధుర బాణీని కట్టారు. హిందీ చలనచిత్ర పరిశ్రమపు గాన మంగళ లలిత సుధారసగళమైన లతా మంగేష్కరు అతి కోమల విమల స్వరమున పాడి శ్రోతలను నిదుర పుచ్చింది ఈ పాట మూలధనపుదనం అనిసెట్టిదే– అయినా 'అని– పినిశెట్టి'ల తేనె చిలకరింపుగా ధ్వనిముద్రిత మైంది.

అప్పుడా కాల సినీ పాటల రచనా **సంతానం**లో పేరొందిన సముద్రాల, శ్రీశ్రీ, ఆరుద్ర, ఆత్రేయ వంటి అభ్యుదయ గీతికా ఉద్దండ రచయితలు (పేరులు వెనుకా ముందు చొరబడవచ్చు!) నప్పుడే వారి పేర్మితనంలో దూసుకుని వచ్చినవాడు అనిసెట్టి. అక్షఱ ఒరవడిని తన పిడికిట పట్టిన మరో సుతార గీతం చిత్రంలో

**పోతే పోనీరా**
**ఈ పాపపు జగతికి శాశ్వతమెవరురా!**
**జీవితమే ఒక స్వప్న మహోమన జననం కమ్మిన నిదురహో**
**ఇట మరణం ఆత్మకు వేకువహో**

–ఇదా అభ్యుదయ రచయిత అనిసెట్టి కలం నుండి యెలా వచ్చింది. ఇంతటి అనువేదనెలా కలిగింది?

ఇలా ఇలాతల క్రమమునెందు ఏ చిత్రమునందు వ్రాసాడా– 'అని సెట్టి'– యని వివరించి మీరు చెప్పండి. లేదా – ఈ గుట్టును నేనే రట్టు చేస్తాను. ●

# మధుర సుధారస మాటలను మూటగట్టి ఉత్తరం వ్రాయుట మోత బరువు! 'ఆన్‌లైను' వచ్చి నీవు నేనను లైను చెరిపిందనుట పరువు క్రిందకొచ్చునా?

సుధలు కురిసే అక్షఱ సంపుటీ మధురిమలు– ఆన్‌లైను సుడిగాలిలో కొట్టుకుని పోతున్నాయ్

కార్డు ముక్క వ్రాయడం అవమానం! కవరులో ఉత్తరం వ్రాయడం బద్ధకం! వ్రాసే ఉత్తరాలు తగ్గిస్తే కార్డులు అమ్మవని తపాలాశాఖ అనినా అనవచ్చు.

సాంకేత సంకేతంలో మాటలను మూటగట్టి ఉత్తరం వ్రాయడం పోయింది. వ్రాసేవారు లేరు. ఉత్తరం మాట యెత్తితే నువ్వొక పాతతరం వాడంటారు. ఇంకా నయమే! పాతతరం వారిని పాత సామాన్లుగా తలచి పోతు మాటలతో విక్రయించే రోజులు క్రమంగా వస్తాయేమో!

కంప్యూటరులొచ్చి కొంత సిబ్బందికి ఇబ్బంది కలుగచేసింది. పూర్వం కరణము, మునసబులు జమాబందీలకు జమాఖర్చుల దస్త్రం పట్టుకుని వెళ్ళేవారు. తాలూకా కార్యాలయాలలోని వారితో, తహసీల్దారుతో కలిసి మాట్లాడేవారు. తపాల బంట్రోతులు ఇంటింటికి ఉత్తరాలు యిచ్చి క్షేమాలను అడిగేవారు. ఇప్పుడు వారు ఆవాస ముఖద్వారం వద్దనుండే ఎర్రపెట్టె తొర్రలో ఉత్తరం పడేసి వెడుతున్నారు. తపాలా ఆఫీసులో 'తంతులు' (టెలిగ్రాము) యిచ్చే తంతుపోయింది.

ఒకాయన కొకాయన వ్రాసిన క్లుప్తోత్తరాన్ని 'కవిత' పత్రికలో చూసాను:

"నన్ను మన్నించు మిత్రమా! నువ్వెప్పుడో రాసిన ఉత్తరానికి జవాబు వ్రాయడానికి ఇప్పటికిగానీ నాకు కుదరలేదు. అప్పట్నుంచీ బాగా లేను నేను. నిజానికి నేను జబ్బు పడలేదుగానీ, ఈ ఫ్లూ జ్వరం నా ప్రాణాలు తీసేస్తుంది. ఏఁవీ చేయాలనిపించదు. గాలి మార్పువలన ఏమైనా బాగుపడతానెడు ఆశతో ఇంతదూరం వచ్చాను. లోగడా ఇలానే జరిగింది. కానీ ఇప్పటికీ బాగున్నానని అనలేను. రాయడం ఎంత కష్టంగా ఉందో చెప్పలేను. ఈ నాలుగు వాక్యాలైనా రాయగల్గుతున్నానంటే నాకే ఆశ్చర్యంగా ఉంది. పెద్ద ఉత్తరమే వ్రాద్దామనుకున్నాను. నిజానికి నీ ప్రతి ఉత్తరమూ బోలెడంత సంతోషమిస్తున్నది. నా జవాబు నీకు అంత సంతోషాన్నిస్తుందని నేను అనుకోను. చాలా సందర్భాల్లో మాటలు రావు. చాలా లోతయిన విషయాలు మాట్లాడబోతే – ఒకానొక ఒంటరితనం వేదిస్తుంది. నిజమే! ఎన్నో సంగతులు! ఎన్నో సంఘటనలు! ఎన్ని వ్యవహారాలు సజావుగా నడవాలి. మనం ఇంకొకళ్ళకి సలహాలిచ్చే స్థితిలోనికి వెళ్ళాలనుకుంటే– ఇవాళ మరీ ఎక్కువ రాయలేను –

అంటూ ఓ లోకాభిరామాయణంతో ముగించాడు. ఉత్తరమైనా ప్రత్యుత్తర మైనా ప్రారంభానికి ఓ ముగింపు ఉండాలి. మృదంగానికి ముక్తాయింపున్నట్టు ఉండాలి. 'ఇప్పటికింతే!' అన్నాడు. ఇదో యువ రచయిత ఉత్తరం! ●

**తపాలా ఖర్చులు కూడా పంపని విదేశాంధ్రులకు 'ప్రముఖాంధ్ర' పంపలేము!**
**నెలకు 40 రూపాయల్ను ఖర్చు పెట్టలేము! వెబ్ ఎడిషన్ చదవ మనవి!**
**www.pramukhandhra.org**

జీ.వి. రావ్ పేజీ (గోటేటి వేంకటేశ్వరరావు)

# బలమే జీవనం. బలహీనతే మరణం

- స్వామి వివేకానంద





## తెలుగువారి అమృతం ఆవకాయ!

ఇదేమిటి– జీవి రావ్ పేజీ బాణీ మారిందని అనుకుంటున్నారా. ఏమికాదు 35 సంవత్సరాలుగా నా తియ్యని అవస్థ మీతో పంచుకుంటున్నాను. స్కూల్ చదివే రోజు నుంచి మా ఇంటిలో ఆవకాయ పెట్టడం అనేది ఓ పెద్ద ప్రక్రియ. ఇది ప్రతి తెలుగింటి కథేలెండి. మా ఇంటిలోనే మామిడిచెట్టు వుంది. సంవత్సరమంతా కాపుకాస్తుంది. ముక్క బ్రహ్మాండమైన పులుసు, ఆవకాయ, మాగాయ రెండింటికి భలే బాగుంటుంది. ఆ కాయ చెట్టునుండి కొట్టడానికి ఒకడిని పట్టాలి. వాడో పట్టాన దొరకడు. ఆ కాయ కొట్టించాక దానిని నీటిలో శుభ్రంగా కడిగి, పొడిగుడ్డతో తుడిచి, ఇంటిలో కాయ కొట్టే కత్తి వుంది దానికొకడిని మార్కెట్ నుంచి మనిషిని తీసుకొచ్చి టెంక నలగకుండా కాయ కొట్టించి, మళ్ళీ దానిలోని జీడి తీసేసి, నలిగిన ముక్కలను విడిచేసి, మిల్లుకెళ్లి నూనె తీసుకుని రావాలి. కారం మా పాలకొల్లు నుంచి వస్తుంది. లారీ ఆఫీసుకెళ్ళి ఆ కారాన్ని తీసుకొచ్చి, కారం, నూనె, ఆవపిండి సమపాళ్ళలో కలిపి రెండు రోజులు అయ్యాక ఆ కొత్త ఆవకాయ ఆవఘాటు, కొత్తకారం ఘాటుతో తింటే స్వర్గానికి మనం వెళ్ళక్కరలేదు అదే మన దగ్గరకు వచ్చేస్తుంది. వారం రోజుల శ్రమ ఒకరినొకరు అరుచుకుని, కరుచుకొని, తిట్ల పురాణం మరచిపోయి సంవత్సరమంతా హ్యాపీగా తినేస్తాం. పోనీ ఇది తలుచుకుని వచ్చే సంవత్సరమైన మనం మారతామా లేదే దేని దారి దానిది. మన తెలుగువారి బ్రాండ్ వాల్యూ పెంచినది ఆవకాయ. బద్ధకించి ఏవి వంట చెయ్యని రోజు కాస్త ఆవకాయముక్క అన్నం, ఇంక గడ్డపెరుగు వుంటే చాలు అన్నం తినేస్తాం. ఇంటిలో విందు కార్యక్రమమైనా, బారులో మందు కార్యక్రమమైనా నాలిక మీద ఆవకాయ చూపుడు వేలితో కాస్తంత తీసి నాలికమీద రాజుకుంటే జిహ్వా లేచొస్తోంది అంటారే ఆ గమత్తు జరుగుతుంది. ఆవకాయ మత్తు ఆవహిస్తుంది.

నా ముఖ పుస్తకపు మిత్రులు దుర్గా చెరువు సేకరించిన కొన్ని ఆవకాయ పద్యాలు (అంతర్జాల సేకరణ)

కం॥ శ్రేష్ఠంబిది పచ్చళ్ళన,
టేష్టున ఇది మొదటనుండు డెఫినెట్‌గానూ
ఇష్టముగ ఆవకాయను
సుష్టుగ తిని దొర్లినంత సుఖమది కలదే!

కం॥ ఊరిన ముక్కను కొరకగ,
ఔరా! అది ఎంత రుచిని అందించునయా,
కూరిమితో నాల్గు ముక్కలు
నోరారా తినని నోరు నోరవ్వదుపో!

కం॥ బెల్లము వేసిన మధురము,
పల్లీనూనెను కలపగ పచ్చడి మధురం,
వెల్లుల్లి వేయు మధురము,
పుల్లని మామిడితో చేయ ముక్కది మధురం!!
ఈ ఆవకాయలోని ముక్కకి చాలా పేర్లు ఉన్నాయి

కం॥ చెక్కందురు, డిప్పందురు,
ముక్కందురు కొంతమంది ములిపెము తోడన్
డొక్కందురు, మామిడి దిది
పిక్కందురు దీనికన్ని పేర్లున్నవయా!

**ఆవకాయ ఉపయోగాలు:**

కం॥ ఉదయమె బ్రెడ్డున జాముకు
బదులుగ ఇదివాడి చూడు, బ్రహ్మాండములే,
అదియేమి మహిమొ తెలియదు,
పదునుగ నీ బుర్ర అపుడు పనిచేయునయా!

కం॥ ఇందువల దందు బాగని
సందేహము వలదు; ఊట సర్వ రుచిహరం
బెందెందు కలిపి చూసిన,
అందందే రుచిగ నుండు, అద్భుత రీతిన్!

**ఆవకాయ అవతరణ:**

కం॥ చప్పటి దుంపలు తినుచును
తిప్పలు పడుచుంటిమయ్య, దేవా, దయతో
గొప్పగు మార్గం బొక్కటి
చెప్పుము మా నాల్కలొక్క చింతలు తీర్పన్

అంటూ

కం॥ ముక్కోటి దేవులందరు
మ్రొక్కగ తా జిహ్వాలేప సృష్టించెనయా
చక్కనిది ఆవకాయన
ముక్క తిననివాడు కొండముచ్చై పుట్టున్॥

కం ॥ చారెరుగనివాడును, గో
దారిన తా నొక్కమారు తడవని వాడున్,
కూరిమిన ఆవకాయను
ఆరారగ తిననివాడు, ఆంధ్రుడు కాడోయ్!

ఈ పద్యాలన్నీ చదివిన ప్రేరణతో మరో మిత్రుడు శ్రీనివాస్ ఎనమండ్ర ఆవకాయపై మక్కువతో పూనిన ఆవకాయావేశం.

ఎరుపది కనులకెదురుంగ నిలుపగ
మెరుపది కనుల లోగిలిన ప్రియమార నేతితోడ కలుపగ
అరుపది 'అబ్బా' యని ఘాటు తగలగ
మరుపది రాదె ఒకపరి రుచి చూచిన మానవునికెవ్వరికిన్
తలపది వేసవి మధ్యాహ్న వేళలోని
పులుపుగ ముక్కను నంజుకు ఆవకాయ తినవలెననినంతనే
కలుపగ కంచమున కోమల హస్తమున
వలపది పుట్టదే ముద్దలు తినిపించు ప్రియసతి దక్కిన పతికిన్
భావములెన్నింటికైనను కవితావేశమున
భాష్యము చెప్పగల కవీంద్రులకెవ్వరికినీ దక్కదె సరస్వతీ కటాక్ష
భాగ్యము, ఆవకాయ రుచి వర్ణించకున్న!!!
భావ్యము ఈ మాట, అనును కదే అచ్చ తెలుగు ఆంధ్రుడెవ్వడైనన్. ●